




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- సముద్రంలో కుండ ఉంది.

  - నాలో నీవున్నావు, 'నీలో' నేనున్నాను అని **కుండ** (జీవుడు) అనడం - **సాధన.**
  - 'నాలో' నీవున్నావు, నీలో నేనున్నాను అని **సముద్రం** (దేవుడు) ఉండడం - **సిద్ధి.**

- భగవంతుడు ఖాళీ తెల్ల పేపరు మీద సంతకం చేసి **తనకిస్తే** బాగుండునని అనుకుంటాడు భక్తుడు -- ఇది శ్రేయస్కరమైన విషయం **కాదు.**

  తానే ఖాళీ పేపర్ మీద సంతకం చేసి **భగవంతునికి** ఇచ్చేయడమే

  -- తనకు శ్రేయస్కరం.

  **తనకు ఏది శ్రేయస్సో అదే వ్రాస్తాడు భగవంతుడు.**

- **మహనీయులకు** వ్యాధులెందుకొస్తాయంటే --

  ఇతరులు 'తన దేహాన్ని దైవంగా' **భావించకుండా** ఉండేందుకు వస్తాయి.

  **మామూలు** వ్యక్తులకు వ్యాధులెందుకొస్తాయంటే --

  ఎవరికి వారే 'నేను మాత్రమే దేవుణ్ణి' అని **అనుకోకుండా** ఉండేందుకు వస్తాయి.